జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 25-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 291 పేజీలు: 4 వెల: రూ.7





# ఫారడే అకాడమీలో పాంప్లెట్లతో బురిడీ!




* నిర్బంధ శిక్షణతో బాలల హక్కుల ఉల్లంఘన * పాంప్లెట్లలో తప్పుడు లెక్కలు, ర్యాంకులు * మార్కులపై అనుమానాలు * సీట్ల ఎంపికలో మాయాజాలం * 40 మంది అర్హత సాధిస్తే 38 మందికి సీట్లా? * వాస్తవాలు వెల్లడించాలంటున్న తల్లిదండ్రులు * ఆర్ఎంఎస్ ఎంపికల్లోనూ అనుమానాలు * సౌకర్యాలు లేకపోయినా గొప్పలు! * అకాడమీ నిర్వహణలో ఎన్నో అనుమానాలు

**శ్రీకాకుళం, మార్చి 24 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని ఫారడే సైనిక్ అకాడమీలో చిన్నారులను నిర్బంధించి శిక్షణ ఇస్తున్నారనే ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. 'జాతీయ వార్త'లో గత కొద్ది రోజులుగా వస్తున్న కథనాలు శ్రీకాకుళం నగరంలో కలకలం సృష్టిస్తున్నాయి. కోరుకొండ సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల శిక్షణ పేరుతో ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు విద్యార్థులను నిర్బంధించి, నిరంతరాయంగా శిక్షణ ఇస్తున్నారని, దీనివల్ల పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఈ కోచింగ్ సెంటర్‌లో సరైన మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం లేదని, పరిమిత స్థలంలో 80 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారని, విద్యార్థులకు వారి తరగతి పాఠాలపై అవగాహన ఉండడం లేదని, కేవలం బట్టీ పట్టడం, మెథడాలజీ ప్రశ్నలు ప్రాక్టీస్ చేయించడంపైనే దృష్టి సారిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై బాలల హక్కుల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఫారడే అకాడమీని వెంటనే మూసివేయాలని, ఈ కోచింగ్ సెంటర్‌పై విచారణ జరిపించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, ఫారడే అకాడమీ విడుదల చేసిన ప్రచార పాంప్లెట్‌లోని కొన్ని అంశాలపై అనుమానాలు తలెత్తుతున్నాయి. అకాడమీ పేర్కొన్న విజయాలు, ర్యాంకులపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**పాంప్లేట్లతో బురిడీ..**

ఫారడే సైనిక్ అకాడమీ విడుదల చేసిన ప్రచార పాంప్లెట్‌లోని కొన్ని అంశాలపై అనుమానాలు తలెత్తుతున్నాయి. అకాడమీ పేర్కొన్న విజయాలు, ర్యాంకులపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పాంప్లెట్‌లో పేర్కొన్న ర్యాంకులు, మార్కులు వాస్తవానికి భిన్నంగా ఉన్నాయని ఆరోపణలు వస్తున్నాయి. అకాడమీ తమ విద్యార్థుల ర్యాంకులను, మార్కులను పెంచి చూపుతోందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా 2023లో ఆరుగురు విద్యార్థులు సైనిక్ స్కూల్ సీట్లకు ఎంపికయ్యారని అకాడమీ పేర్కొంది. కానీ, దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించలేదు. ఎంపికైన విద్యార్థుల పేర్లు, సాధించిన ర్యాంకుల గురించి స్పష్టత లేదు. 2020లో అకాడమీ విద్యార్థి రాష్ట్రంలో 2వ ర్యాంకు సాధించినట్లు పాంప్లెట్‌లో ఉంది. కానీ, ఆ విద్యార్థి పేరు, ఇతర వివరాలు వెల్లడించలేదు. దీనిపై కూడా అనుమానాలు తలెత్తుతున్నాయి. 2024 సైనిక్ స్కూల్ పరీక్షకు అకాడమీలో 38 మంది హాజరైతే 40 మంది అర్హత సాధించారని చెప్పడం గణాంక పరంగా విరుద్ధంగా ఉంది, దీనిపై కూడా అనుమానాలు ఉన్నాయి. అర్హత సాధించడం అంటే సీటు వచ్చినట్టా. ప్రవేశ పరీక్ష పాసైనట్లా? 38 మందికి సీట్లు వచ్చినట్లు పాంప్లెట్లో చెప్పినట్లు ఉంది.

**అనుమానాలకు కారణాలు..**

అకాడమీ తమ విజయాలను అతిశయోక్తిగా చూపుతోందనే ఆరోపణలు ఉన్నాయి. ప్రకటించిన గణాంకాలకు సంబంధించిన ఆధారాలు, పూర్తి వివరాలు వెల్లడించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. అకాడమీ యొక్క గత కొన్ని సంవత్సరాల ఫలితాలపై ప్రజలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.


**విచారణకు డిమాండ్..**

అకాడమీ ప్రకటనలపై విచారణ జరపాలని తల్లిదండ్రులు, విద్యావేత్తలు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత విద్యా అధికారులు దీనిపై విచారణ జరిపి నిజాలు వెల్లడించాలని కోరుతున్నారు. అకాడమీ ప్రకటనలపై వస్తున్న అనుమానాలను నివృత్తి చేయడానికి, వాస్తవాలను వెల్లడించడానికి అకాడమీ యాజమాన్యం స్పందించాల్సిన అవసరం ఉంది. గత 8 సంవత్సరాలుగా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలకు అకాడమీ కోచింగ్ ఇస్తోందని, ప్రతిరోజూ పరీక్షలు, వారపు గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తోందని ఫ్లెక్స్ హైలైట్ చేస్తుంది. 2024 సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలలో 261 మార్కులతో అకాడమీ పట్టణంలో 1వ ర్యాంక్ సాధించిందని పేర్కొంది. 2024 సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలకు అకాడమీ నుండి హాజరైన 38 మంది విద్యార్థులలో 40 మంది అర్హత సాధించారని ఫ్లెక్స్ పేర్కొంది. రాష్ట్రీయ మిలిటరీ స్కూల్స్ (ఆర్ ఎం ఎస్) కు గత మూడు సంవత్సరాలుగా స్థిరంగా విద్యార్థులను ఎంపిక చేస్తున్న ఏకైక సంస్థ తమదేనని అకాడమీ పేర్కొంది. గొప్పలకు పోయే విద్యార్థులను చేర్చుకోవడంలో చూపిస్తున్న శ్రద్ధ బాలల హక్కు చట్టం ప్రకారం వారికి ఇవ్వాల్సిన సౌకర్యాలను కల్పించడంలో మాత్రం విఫలమవుతుంది.

# 40 ఇయర్స్.. రికార్డు బద్దలు

* పలాస -కాశీబుగ్గలోఆదివారం తెరుచుకున్న మెడికల్ షాపులు * 'జాతీయవార్త' కథనాలకు దిగివచ్చిన మెడికల్ అసోసియేషన్, డ్రగ్ కంట్రోల్ అధికారులు * మందులోడిపై బహిరంగ ఆరోపణలు చేస్తున్న మెడికల్ షాపుల నిర్వాహకులు

**శ్రీకాకుళం క్రైం, మార్చి 24 (వార్త):** 'మందులోడా.. ఓ మాయలోడా', 'మందులోడు మహాముదురు' కథనాల వల్ల పలాస - కాశీబుగ్గ మెడికల్ అసోసియేషన్‌లో పెద్ద కుదుపు వచ్చింది. అసోసియేషన్‌కు చెందిన కొందరు సభ్యులు, మెడికల్ షాపుల నిర్వాహకులతో కలిసి పట్టణంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో సుమారు 27 మంది హాజరయ్యారు. సండే సైకిల్ సిస్టంపై చర్చించారు. ఇకపై పలాస-కాశీబుగ్గ పట్టణంలో ఆదివారం పూట అన్ని మెడికల్ షాపులు తెరవాలని నిర్ణయించారు. సండే సైకిల్ సిస్టం రద్దు చేయాలని డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆదేశించారని, ఆదివారం మెడికల్ షాపులు తెరుచుకోవచ్చని అసోసియేషన్‌కు చెందిన వాట్సాప్ గ్రూపులో మెసేజ్ పెట్టారు. అత్యవసర సేవలు అందించే మెడికల్ షాపులను ప్రతిరోజు తెరవాల్సిన అవసరం ఉంది. అయితే పలాస కాశీబుగ్గ జంట పట్టణంలో కొన్నేళ్లుగా ఆదివారం పూట పలాసలో ఒకటి, కాశీబుగ్గలో ఒక షాపు మాత్రమే తెరిచేవారు. మిగతావారంతా మూసివేసేశారు. గతంలో నిత్యం తెరిచేవారని, మెడికల్ అసోసియేషన్‌లో ఓ నేత.. ఈ ప్రతిపాదనను తీసుకురావడంతో పలాస, కాశీబుగ్గలో రెండు మెడికల్ షాపులు మాత్రమే ఆదివారం తెరిచేవారు. దీన్ని కొందరు వ్యతిరేకించినప్పటికీ అసోసియేషన్ నేతకు భయపడి సైలెంట్ అయ్యేవారు. ఈ విషయం డ్రగ్ కంట్రోల్ అధికారులకు తెలిసినా మౌనం వహించడంపై గతంలో విమర్శలు కూడా వచ్చాయి. 'జాతీయ వార్త'లో యూనియన్ నేతపై కథనాలు రావడంతో పలాస డివిజన్‌లోని మెడికల్ షాపులతో పాటు యూనియన్‌లోనూ చర్చనీయాంశమైంది. తప్పులు సరిదిద్దే చర్యలు చేపట్టింది. ఈసారైనా యూనియన్‌కు ఎన్నికలు ఏర్పాటు చేయాలని కొందరు పట్టుబడుతున్నట్టు తెలిసింది. డ్రగ్ కంట్రోల్ శాఖకు చెందిన కొందరు అధికారులు, సిబ్బంది ఈ వ్యవహారం తమ మెడకు ఎక్కడ చుట్టుకుంటుందోనని ఆందోళనకు గురై ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. దీనిలో భాగంగానే సండే సైకిల్ సిస్టం రద్దయ్యేలా అసోసియేషన్‌కు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది.


Medi asocn

డియర్ కెమిస్ట్ ఈ రోజు కాశీబుగ్గలో గల గణపతి రెసిడెన్సీ లో రాత్రి తొమ్మిది నర గంటల కు మనకు మీటింగ్ ఉంది .నిన్న ఈ రోజు న్యూస్ పేపర్ లో నాకు ,మరియు మన అందరి కోసము చాలా రకాలు గా వ్రాస్తున్నారు దాని కోసము మరియు ఇతర విషయములు కోసము ఈ రోజు మీటింగ్ ఏర్పాటు చేయడమైనిది దయచేసి అందరూ తప్పకుండ హాజరు అవుతారని కోరుచున్నాను

2:23 pm


Forwarded

డియర్ కెమిస్ట్ నిన్న జరిగిన మీటింగ్ లో మన సభ్యులు ఇరవైయె ఏడుగురు హాజరు అయినారు సండే సైకిల్ సిస్టం గురించి మాట్లాడి మళ్ళీ పాత పద్దతిలో సండే సైకిల్ సిస్టం కొన సాగించాలని మనమందరము నిర్ణయించుకున్నాము గత రెండు రోజులుగా పరిస్థితులు నుద్దేశించి మన సండే సైకిల్ రద్దు చేయాలని మన డ్రగ్ డిపార్ట్మెంట్ మరియు మన జిల్లా అసోసియేషన్ ఆదేశాను మేరకు మన పలాస కాశీబుగ్గ రిటైల్ మెడికల్ అసోసియేషన్ లో ఫార్టీ ఇయర్స్ గా నడుస్తున్న మన సండే సైకిల్ సిస్టం ని రద్దు చేయమని వారు మనకు చెప్పడము జరిగినిది అందుచేత రేపు ఆదివారము అందరు షాపులు తెరుస్తారని కోరు చున్నాను

8:16 am

Forwarded

ప్రస్తుతానికి ఈ సండే సైకిల్ సిస్టము ముని తాత్కాలికిముగా నిలుపుదల చేస్తున్నాము

8:16 am


Forwarded

డియర్ కెమిస్ట్ ఇప్పుడున్న పరిస్థితులు బట్టి సండే సైకిల్ సిస్టము ని రద్దుచేస్తున్నాము అందరూ సహకరించవలెను రేపు అందరు షాపులు తెరుస్తారని కోరుచున్నాను

8:16 am

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం









# నోటీసులా.. డోన్ట్ కేర్!




**✳ ఇసుక తవ్వకాలపై నిషేధం ✳ అయినా యథేచ్ఛగా కార్యకలాపాలు ✳ క్షేత్రస్థాయిలో భిన్నమైన పరిస్థితి ✳ ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు ✳ ఇసుక మాఫియా ఆగడాలు ✳ అధికారుల మౌనంపై విమర్శలు ✳ మాఫియాకు సహకరిస్తున్నారనే ఆరోపణలు ✳ పర్యావరణం దెబ్బతింటోందని స్థానికుల ఆందోళన ✳ ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని డిమాండ్ ✳ జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారుల ఆదేశాలు బేఖాతరు ✳ పురుషోత్తపురం, పర్లాం, అంబలవలసలో యథావిధిగా ఇసుక తవ్వకాలు**

శ్రీకాకుళం, మార్చి 24 (వార్త): జిల్లాలో ఇసుక తవ్వకాలపై ప్రభుత్వం నిషేధం విధించినప్పటికీ, మాఫియా యథేచ్ఛగా తమ కార్యకలాపాలను కొనసాగిస్తోంది. మార్చి 9, 2025 నాటికి ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారులు ఈనెల 6వ తేదీన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఈ ఆదేశాలను ఎవరూ పట్టించుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. పురుషోత్తపురం-2, పర్లాం, అంబలవలస, అయ్యాతినగరం, బోరవెల్లి, గోపాలపెంట, నివగం ప్రాంతాల్లోని ఇసుక రీచ్‌ల వద్ద యథావిధిగా తవ్వకాలు జరుగుతున్నాయి. అంతేకాదు, గతంలో కంటే ఈ ప్రాంతాల్లో తవ్వకాలు మరింత పెరిగాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఇసుక రీచ్‌ల వద్ద మాన్యువల్ తవ్వకం, రవాణా, నిల్వ లోడింగ్ పనులను నిర్వహిస్తున్న ఏజెన్సీలకు ఈ ఆదేశాలు వర్తిస్తాయి. ఈ మేరకు, శ్రీ ధర్మశాస్త్ర స్టోన్ క్రషర్, మోడరన్ కన్‌స్ట్రక్షన్, సాయి భవాని ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, వెంకటేష్ హెూతా, పి.ఎస్.ఎన్. రెడ్డి అండ్ కో, శ్రీ వర్ధన్ ఇన్ఫ్రా సంస్థలకు నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులలో సంబంధిత ఏజెన్సీలతో కుదుర్చుకున్న ఒప్పందాలు, వర్క్ ఆర్డర్‌లు మార్చి 9, 2025తో ముగుస్తాయని, ఆ తర్వాత ఎటువంటి కార్యకలాపాలు అనుమతించబడవని అధికారులు స్పష్టం చేశారు. నిర్దేశించిన తేదీలోపు ఇసుక తవ్వకాలను నిలిపివేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, కార్యకలాపాల నిలిపివేతను ధృవీకరిస్తూ ఒక కంప్లైయన్స్ రిపోర్ట్‌ను సమర్పించాలని ఏజెన్సీలను కోరారు. జిల్లా గనుల మరియు భూగర్భ శాఖ అధికారి ఈ ఆదేశాలు జారీ చేశారు. అయితే జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారులు జారీ చేసిన ఆదేశాలను ఇసుక మాఫియా బేఖాతరు చేస్తోంది. అధికారులు జారీ చేసిన నోటీసులను కూడా వారు లెక్క చేయడం లేదు.

**అధికారుల మౌనంపై విమర్శలు:**

ఈ వ్యవహారంపై అధికారులు మౌనం వహించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు అధికారులు మాఫియాకు సహకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక తవ్వకాల వల్ల తమ ప్రాంతాల్లో పర్యావరణం దెబ్బతింటోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



GOVERNMENT ODF ANDHRA PRADESH
DEPARTMENT OF MINES AND GEOLOGY, SRIKAKULAM

**Notice No: 1017/SAND/2024** **Dated.06.03.2025**

Sub:- Mines and Minerals – District Level Sand Committee, Srikakulam – **M/s P.S.N.Rddy & Co Prop: Abhisek Bora** to finalized agencies temporarily on a nomination basis for conducting manual excavation, transportation, stocking, and loading of sand at **Gopalapenta Open Sand Reach** of Sy.No.188 of Gopalapenta Village,
Narasannapeta Mandal, Srikakuklam Dist - Stop Sand Operations by 09.03.2025 – regarding.

Ref:- 1. This office Letter No. 1017/Sand/2024, Dt.24.02.2025

*****


With reference to the above, it is to inform that the sand operations currently being carried out by manual excavation, transportation, stocking, and loading of sand at Gopalapenta Open Sand Reach of Sy.No.188 of Gopalapenta Village,

Narasannapeta Mandal, Srikakulam District, the agreement and work order, we hereby notify you to **Stop all sand operations by 09.03.2025**. The agreement and work order are set to expire on the aforementioned date, and any further operations beyond this period will not be permissible.

Please ensure that all necessary measures are taken to halt sand excavation in your reach. Further you are requested to submit a compliance report confirming the cessation of operations by the stipulated date.

**District Mines and Geology Officer**
**Srikakulam**

**To,**
**P.S.N.Rddy & Co Prop: Abhisek Bora.**
**8-399, Vivekananda Street,**
**Ravulapalem, East Godavari District-533238**



GOVERNMENT ODF ANDHRA PRADESH
DEPARTMENT OF MINES AND GEOLOGY, SRIKAKULAM

**Notice No: 1017/SAND/2024** **Dated.06.03.2025**

Sub:- Mines and Minerals – District Level Sand Committee, Srikakulam – **M/s Sri Vardhan Infra Prop: Lakshmi Bonda** to finalized agencies temporarily on a nomination basis for conducting manual excavation, transportation, stocking, and loading of sand at **Nivagam Open Sand Reach** of Sy.No. 233 of Nivagam Village, Kothuru Mandal, Srikakuklam Dist - Stop Sand Operations by 09.03.2025 – regarding.

Ref:- 1. This office Letter No. 1017/Sand/2024, Dt.24.02.2025

*****

With reference to the above, it is to inform that the sand operations currently being carried out by manual excavation, transportation, stocking, and loading of sand at Nivagam Open Sand Reach of Sy.No. 233 of Nivagam Village, Kothuru Mandal, Srikakulam District, the agreement and work order, we hereby notify you to **Stop all sand operations by 09.03.2025**. The agreement and work order are set to expire on the aforementioned date, and any further operations beyond this period will not be permissible.

Please ensure that all necessary measures are taken to halt sand excavation in your reach. Further you are requested to submit a compliance report confirming the cessation of operations by the stipulated date.

**District Mines and Geology Officer**
**Srikakulam**

**To,**
**Sri Vardhan Infra Prop: Lakshmi Bonda.**
**2-343, Edulapaka, Bonangi Parawada**
**Industrial Areea, Vishakapatnam-531021**



GOVERNMENT ODF ANDHRA PRADESH
DEPARTMENT OF MINES AND GEOLOGY, SRIKAKULAM

**Notice No: 1017/SAND/2024** **Dated.06.03.2025**

Sub:- Mines and Minerals – District Level Sand Committee, Srikakulam – **Sai Bhavani Infra Pvt. Ltd., Gunturu** to finalized agencies temporarily on a nomination basis for conducting manual excavation, transportation, stocking, and loading of sand at Ambalavalasa Open Sand Reach of Sy.No. 165 / P of Amballavalasa Village, Gara
Mandal, Srikakuklam Dist - Stop Sand Operations by 09.03.2025 – regarding.

Ref:- 1. This office Letter No. 1017/Sand/2024, Dt.24.02.2025

*****


With reference to the above, it is to inform that the sand operations currently being carried out by manual excavation, transportation, stocking, and loading of sand at Ambalavalasa Open Sand Reach of Sy.No. 165 / P of Amballavalasa Village, Gara

Mandal, Srikakulam District, the agreement and work order, we hereby notify you to **Stop all sand operations by 09.03.2025**. The agreement and work order are set to expire on the aforementioned date, and any further operations beyond this period will not be permissible.

Please ensure that all necessary measures are taken to halt sand excavation in your reach. Further you are requested to submit a compliance report confirming the cessation of operations by the stipulated date.

**District Mines and Geology Officer**
**Srikakulam**

**To,**
**Sai Bhavani Infra Pvt. Ltd., Gunturu.**
**26-38-143/35,2nd Lane,Sri Ram Nagar, AT**
**Agraharam, CHINTURU-522003**



GOVERNMENT ODF ANDHRA PRADESH
DEPARTMENT OF MINES AND GEOLOGY, SRIKAKULAM

Notice No: 1017/SAND/2024 Dated.06.03.2025

Sub:- Mines and Minerals – District Level Sand Committee, Srikakulam – M/s P.S.N.Rddy & Co Prop: Abhisek Bora to finalized agencies temporarily on a nomination basis for conducting manual excavation, transportation, stocking, and loading of sand at Gopalapenta Open Sand Reach of Sy.No.188 of Gopalapenta Village,
Narasannapeta Mandal, Srikakuklam Dist - Stop Sand Operations by 09.03.2025 – regarding.

Ref:- 1. This office Letter No. 1017/Sand/2024, Dt.24.02.2025


With reference to the above, it is to inform that the sand operations currently being carried out by manual excavation, transportation, stocking, and loading of sand at Gopalapenta Open Sand Reach of Sy.No.188 of Gopalapenta Village,

Narasannapeta Mandal, Srikakulam District, the agreement and work order, we hereby notify you to Stop all sand operations by 09.03.2025. The agreement and work order are set to expire on the aforementioned date, and any further operations beyond this period will not be permissible.

Please ensure that all necessary measures are taken to halt sand excavation in your reach. Further you are requested to submit a compliance report confirming the cessation of operations by the stipulated date.

District Mines and Geology Officer
Srikakulam

To,
P.S.N.Rddy & Co Prop: Abhisek Bora.
8-399, Vivekananda Street,
Ravulapalem, East Godavari District-533238



GOVERNMENT ODF ANDHRA PRADESH
DEPARTMENT OF MINES AND GEOLOGY, SRIKAKULAM

**Notice No: 1017/SAND/2024** **Dated.06.03.2025**

Sub:- Mines and Minerals – District Level Sand Committee, Srikakulam – **M/s Sai Bhavani Infra Pvt. Ltd., Gunturu** to finalized agencies temporarily on a nomination basis for conducting manual excavation, transportation, stocking, and loading of sand at **Boravalli Open Sand Reach** of Sy.No76, Buravilli Village, Gara Mandal, Srikakuklam Dist - Stop Sand Operations by 09.03.2025 – regarding.

Ref:- 1. This office Letter No. 1017/Sand/2024, Dt.24.02.2025

*****

With reference to the above, it is to inform that the sand operations currently being carried out by manual excavation, transportation, stocking, and loading of sand at Boravalli Open Sand Reach of Sy.No76, Buravilli Village, Gara Mandal, Srikakulam District, the agreement and work order, we hereby notify you to **Stop all sand operations by 09.03.2025**. The agreement and work order are set to expire on the aforementioned date, and any further operations beyond this period will not be permissible.

Please ensure that all necessary measures are taken to halt sand excavation in your reach. Further you are requested to submit a compliance report confirming the cessation of operations by the stipulated date.

**District Mines and Geology Officer**
**Srikakulam**

**To,**
**Sai Bhavani Infra Pvt. Ltd., Gunturu.**
**26-38-143/35,2nd Lane,Sri Ram Nagar, AT**
**Agraharam, CHINTURU-522003**

## స్వర్ణాంధ్ర 2047 దిశగా ప్రభుత్వం చర్యలు

**ఇచ్ఛాపురం, మార్చి 24(వార్త):** పి-4 విధానంపై మున్సిపాలిటీ పరిధి 21, 22వ వార్డు సచివాలయాల పరిధిలో కౌన్సిలర్ ప్రతినిధి కాళ్ళ జైదేవ్ యాదవ్ అవగాహన కల్పించారు. ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అత్యంత నిరుపేదల అభ్యున్నతికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందన్నారు. స్వర్ణాంధ్ర 2047 ద్వారా నవ్యాంధ్రను అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ళ దిలీప్, సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారంపై దృష్టి సారించండి

**-అధికారులకు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఆదేశం**

**-162 వినతుల స్వీకరణ**



**శ్రీకాకుళం, మార్చి 24(వార్త):** అర్జీలు పై దృష్టి సారించాలని చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో సోమవారం కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లు అర్జీలు స్వీకరించారు. శ్రీకాకుళం, ఎచ్చెర్ల, లావేరు, తదితర మండలాల్లో అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, పెండింగులో ఉన్న అర్జీలపై తహసీల్దార్లు దృష్టి సారించాలని ఆదేశించారు. సర్వే అండ్ లాండ్ రికార్డులు శాఖ, హెూం శాఖ, గ్రామీణాభివృద్ధి, ఎస్ఈ పంచాయతీ రాజ్, పౌర సరఫరాల శాఖ, గృహ నిర్మాణ శాఖ, మత్స్య శాఖ, మున్సిపల్, ఆర్డబ్ల్యుఎస్, స్కిల్ డెవలప్‌మెంట్, డిఎస్డీఓ, ఆడిట్, తదితర శాఖల అర్జీలు పెండింగులో ఉన్నట్లు తెలిపారు. పెండింగులో ఉన్న అర్జీలపై అధికారులు దృష్టి సారించి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా దరఖాస్తు దారుల నుండి 162 అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన అర్జీలలో రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్డబ్ల్యుఎస్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, గృహ నిర్మాణ శాఖ, గ్రామీణాభివృద్ధి, డ్వామా, మహిళా శిశు సంక్షేమ శాఖ, సర్వే అండ్ లాండ్ రికార్డులు, భూగర్భ గనులు, ఇరిగేషన్, సర్వే అండ్ లాండ్ రికార్డులు, తదితర శాఖలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఏపీపీఎస్సీ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

**-జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు**



**శ్రీకాకుళం, మార్చి 24(వార్త):** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) రేపటి నుంచి మూడు రోజులపాటు నిర్వహించే మూడు విభాగాల పోస్టులకు సంబంధించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షల నిర్వహణపై జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు సోమవారం తన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం, పరీక్షా కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు రవాణా సౌకర్యం కల్పించి, పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీఆర్ఓ సూచించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్‌లో అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్, విశ్లేషకుడు, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పరీక్షలకు శ్రీ శివాని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ: నరసన్నపేట కోర్ టెక్నాలజీస్‌లో అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. సమావేశంలో డీఎస్పీ సి.హెచ్.వివేకానంద, ఏపీపీఎస్సీ ప్రతినిధులు ఈశ్వరి, పద్మప్రియ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి టీవీ.బాలకృష్ణ, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ చక్రవర్తి, చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ అధికారులు పాల్గొన్నారు.

# మరో అన్నమయ్య బాలకృష్ణప్రసాద్



**మందస, మార్చి 24(వార్త):** అపర అన్నమయ్యగా పేరుగాంచిన గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ మరణం సంగీతానికి తీరనిలోటని పలువురు కళాకారులు అన్నారు. మందస మండలంలోని బాలిగాంలో గరిమెళ్ల స్వరనీరాజనం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాసుని సన్నిధిలో వేలాది సంకీర్తనలను ఆలపించిన ఆయన జన్మధన్యమైందన్నారు. బాలకృష్ణప్రసాద్ మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటన్నారు. మధురమైన కంఠంతో వందలాది అన్నమయ్య సంకీర్తనలకు స్వరాలను రూపొందించారన్నారు. ఆయన ఆకస్మిక మరణంపై కళాకారులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అభినవ అన్నమయ్యగా పేరు గాంచిన గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ శివైక్యం చెందడంతో ఆయనకు స్వరనీరాజనం అర్పిస్తూ స్థానిక శ్రీవెంకటేశ్వర భజన మండలి ఆధ్వర్యంలో సుమారు 100 మంది కళాకారులతో స్వర నీరాజనాలు అర్పించారు. కళాకారులకు శ్రీవెంకటేశ్వర భజన బృందం (బాలిగాం) ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ జ్ఞాపికను అందజేశారు. కళాకారులు మాట్లాడుతూ గురుతుల్యులు బాలకృష్ణ ప్రసాద్ సంగీత ప్రపంచానికి అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. అన్నమాచార్య సంకీర్తనలు వెలుగులోకి తీసుకురావడానికి తన జీవితాన్ని స్వామి సేవకి అంకితం చేశారన్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర భజన బృందం ఆధ్వర్యంలో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు స్వామి సన్నిధానంలో భజనలు చేస్తుంటామని తెలిపారు. బాలకృష్ణ ప్రసాద్ గ్రామానికి ప్రత్యేకమైన విడదీయరాని బంధం ఉందన్నారు. శ్రీవెంకటేశ్వర భజన బృందం ఆధ్వర్యంలో తిరుపతిలోని బాలకృష్ణ ప్రసాద్ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశగా ఆయనతో సన్మానించుకోవడం మాకు చాలా ఆనందంగా ఉందని గుర్తు చేసుకుని, కన్నీటి పర్యంతం అయ్యారు. గురువు అకాల మరణం సంగీత ప్రపంచానికి తీరనిలోటని, భౌతికంగా ఆయన లేకపోయినా పాటల రూపంలో ప్రజల మనసుల్లో నిత్యం మెలుగుతూనే ఉంటారన్నారు. స్వర నీరాజనం అర్పించిన కళాకారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# మందసలోనే ఐటీడీఏ ఏర్పాటు చేయాలి



**మందస, మార్చి 24(వార్త):** గిరిజనులు ఎక్కువగా ఉన్న మందసలోనే ఐటీడీఏను ఏర్పాటు చేయాలని శ్రీకాకుళం గిరిజన సంక్షేమ పరిరక్షణ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో రైతు కూలీ సంఘం జిల్లా, రాష్ట్ర శాఖలు సంయుక్తంగా మందస మండలంలోని గిరిజన ప్రాంతమైన పట్టులోగాంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మందసలో ఇప్పటికే ఐటీడీఏ ఇంజనీరింగ్ సబ్డివిజన్, ఏటీడబ్ల్యుఓ కార్యాలయం, గిరిజన యూత్ శిక్షణా కేంద్రం ఉన్నాయన్నారు. దీంతో మందసలో ఐటీడీఏ కార్యాలయం ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందన్నారు. గిరిజన సంక్షేమం, సాగునీరు, తాగునీరు సమస్యలపై కూడా సమావేశంలో చర్చించారు. జీడి, మామిడి కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని, రూ.16వేలు బస్తాకు చెల్లించాలని, పంచాయతీ, గ్రామాల వారీగా తాగునీరు, సాగునీరు అందివ్వాలన్నారు. నోడల్ ఏజెన్సీ ప్రాంతంగా గుర్తించి, అభివృద్ధి చేయాలని, చాపరాయికాలనీ భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. మహేంద్రతనయ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందివ్వాలన్నారు. భగత్సింగ్, సుఖేవ్, రాజ్గురు వర్ధంతి సందర్భంగా బిర్సాముండా, అల్లూరి సీతారామరాజు వీరోచిత భూపోరాటాలను చర్చించి, వారికి నివాళులు అర్పించారు. అదే స్ఫూర్తితో ముందు సాగాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎస్.నర్సింహరావు, ఉపాధ్యక్షుడు ఎస్.హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్. లక్ష్మణరావు, హరిబాబు, దుర్యోధన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారి కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రహదారుల అభివృద్ధికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**పలాస, మార్చి 24(వార్త):** రహదారుల అభివృద్ధితోనే అభివృద్ధి సాధ్యమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాసకాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 18 వార్డులో వివిధ సిమెంటు రోడ్డు పనులకు 10 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ఇన్చార్జి హనుమంతు మురళి, సుధారాణి విజ్ఞప్తుల మేరకు ఈ రోడ్లను మంజూరు చేశామన్నారు. పనులు వేగవంతం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, పిసిఎంఏ అధ్యక్షులు మల్లా శ్రీనివాసరావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పీరికట్ల విఠల్, టిడిపి నాయకులు బడ్డ నాగరాజు, కూటమి నేతలు ధర్మారావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానభారతిలో స్నాతకోత్సవం



**ఇచ్ఛాపురం, మార్చి 24(వార్త):** జ్ఞానభారతి సీబీఎస్ఈ సీనియర్ సెకండరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పాఠశాల కాన్వొకేషన్ డే - యూకేజీ పట్టా ప్రదానోత్సవం పాఠశాల కార్యదర్శి, ముఖ్య కార్యనిర్వహణాధికారి జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ముఖ్యఅతిథి, ఎంఈవో ఎస్.విశ్వనాథం విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఇందు భూషణ్ పండా, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్,అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.


## పలాసలో 22 కేజీల గంజాయి స్వాధీనం



**పలాస, మార్చి 24(వార్త):** మత్తు పదార్థాలు రవాణా చేసిన, కలిగి ఉన్న నిందితులపై పీడీ యాక్టు పెడతామని కాశీబుగ్గ డీఎస్పీ వెంకట అప్పారావు తెలిపారు. సోమవారం కాశిబుగ్గ పోలీస్‌స్టేషన్లో విలఖరులతో మాట్లాడుతూ పలాస రైల్వే స్టేషన్‌లో గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న ఒడిశాకు చెందిన ఆమోద్ ఆనంద్‌ను అరెస్ట్ చేసి, 21 కిలోల గంజాయి, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నాట్లు తెలిపారు. మరో నిందితుడు నిఖిల్ పాని పరారైనట్లు డిఎస్పీ తెలిపారు. నిందితుడిపై ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈయన వెంట కాశిబుగ్గ సీఐ సూర్యనారాయణ ఉన్నారు.

## సమస్యలు పరిష్కరిస్తాం

**పలాస, మార్చి 24(వార్త):** ప్రజా సమస్యలు పరిష్కరించిందికే ప్రజా సమస్యల వేదికని పలాస మున్సిపల్ కమిషనర్ నరిపేనా రామారావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ )కార్యక్రమం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రాగునీటి కొరకు, జనన మరణ సర్టిఫికెట్లు కొరకు, వితంతు పెన్షన్లు వంటి పలు సమస్యలపై మొత్తం 12 దరఖాస్తులు వచ్చాయని, జనన మరణ సర్టిఫికెట్ల కొరకు 9, వృద్ధాప్య పెన్షన్ లు కొరకు 1, వితంతు పెన్షన్ కొరకు -1 త్రాగునీటి సరఫరా కొరకు-1 దరఖాస్తులు వచ్చినట్ల మున్సిపల్ కమిషనర్ తెలియజేసారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఆస్తి పన్నుపై ప్రత్యేక దృష్టి సారించాలి

**పలాస, మార్చి 24(వార్త):** ఆస్తి పన్నుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఉపేక్షిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు అన్నారు. సోమవారం ఆయన సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఆస్తి పన్ను చెల్లించకుంటే, వారి ఆస్తులు జాప్తు చేయాలని స్పష్టం చేశారు. ఆస్తి పన్నుపై సచివాలయం వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ అమర్ గారు 16 సచివాలయంలో అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.






## ఉల్లాస్‌తో మహిళలకు ఉత్తమ ఫలితాలు

**మందస, మార్చి 24(వార్త):** ఉల్లాస్ పథకం ద్వారా నిరక్షరాస్యులను గుర్తించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చదవడము, రాయడము కూడా నేర్పించడం ద్వారా గ్రామీణ మహిళలో ఉత్తమ ఫలితాలు కనిపిస్తున్నట్లు వెలుగు జిల్లా గ్రామీణ అబి వృద్ధి సంస్థ పథక సంచాలకుడు పెద్దింటి కిరణ్‌కుమార్ తెలిపారు. మందస పట్టణం లో గల అమ్మవారి గుడి ప్రాంగణంలో నిర్వహించిన ఉల్లాస్ పరీక్షా కేంద్రాలను సందర్శిస్తూ మాట్లాడారు. ఉల్లాస్ పథకం ద్వారా మండల పరిధి లో నిరక్షరాస్యులైన 1390మందికి 139 మహిళా సంఘాల లో చదువు కున్న సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఫ్రీ గా చదువు నేర్పించడం గొప్ప విషయం అన్నారు.ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధులను మెరుగు పరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్విజిలేటర్ నీరజా, మండల వెలుగు ఏపీఎం పైడి కూర్మారావు, క్లస్టర్ కోఆర్డినేటర్లు స్వామినాయుడు, తారకమోహన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగులతో జీవితాలు నాశనం చేసుకోకండి



**సరుబుజ్జిలి, మార్చి 24(వార్త):** ఐపీఎల్ క్రికెట్ సీజన్ నేపథ్యంలో బెట్టింగ్ కార్యకలాపాలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు సరుబుజ్జిలి పోలీస్ స్టేషన్ ఎస్సై బి హైమావతి మాట్లాడుతూ అమాయక ప్రజలను యువతను లక్ష్యంగా చేసుకొని క్రికెట్ బెట్టింగ్ ద్వారా ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని వారిని ప్రలోభ పెట్టి క్రికెట్ బెట్టింగులు నిర్వహిస్తున్న వారిని వదిలే ప్రసక్తే లేదని వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తామని ఎస్సై బి హైమావతి హెచ్చరించారు. ఐపీఎల్ క్రికెట్ సీజన్ నేపథ్యంలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ బెట్టింగులు, బుకీల కదలికలపై ప్రత్యేక పోలీసు నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రికెట్ బెట్టింగులు నిర్వహించే వ్యక్తుల సమగ్ర సమాచారం పోలీస్ శాఖ వద్ద ఉందని వారు జాగ్రత్తగా ఉండాలని, వినోదం కోసమే క్రికెట్ చూడాలని, బెట్టింగుల వైపు ప్రజలు మొగ్గుచూపు కూడదని ఎస్సై బి హైమావతి పిలుపునిచ్చారు.

## నేడు ఆదిత్యుడి హుండీ లెక్కింపు

**శ్రీకాకుళం, మార్చి 24(వార్త):** అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం హుండీలను మంగళవారం ఉదయం 8 గంటలకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ సిబ్బంది, అనువంశిక ధర్మకర్త, పాలక మండలి సభ్యులు, అర్చకులు, భక్తులు, గామ పెద్దల సమక్షంలో హుండీలను తెరవనున్నట్లు ఆలయ ఉప కమీషనర్ భద్రాజీ ఒక ప్రకటనతెలిపారు.

## బాలకృష్ణ ప్రసాద్ మృతికి నృత్య స్వరాంజలి



**ఇచ్ఛాపురం, మార్చి 24(వార్త):** అపర అన్నమయ్యగా పేరుగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయకులు గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ మృతిపై వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ చిన్నారులు వెంకటేశ్వర భక్తి రంజని కళాకారులు చిన్నా గురుస్వామి ఆధ్వర్యంలో స్వర నర్తన స్వర నీరాజనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దాసరి రాజు, అనపాన మణికుమారి, హైమవతి గుణవతి, దేవా, మణికంఠ, పట్నాయక్, హేమంత్ కుమార్ బాడిత్య నిత్యానంద్ బాడిత్యాలు పాల్గొని స్వరాంజలి ఘటించారు.

## మాజీ సైనికుల రాష్ట్ర అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా మన్మథరావు

**పలాస, మార్చి 24(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనికుల అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా మన్మధరావు నూతనంగా ఎన్నికైనట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తనను గెలిపించిన జిల్లా మాజీ సైనికులకు ఆయన ధన్య వాదాలు తెలిపారు.




# పార్లమెంటులో అరకు కాఫీ ఘుమఘుమలు

**-గిరిజన రైతుల శ్రమకు జాతీయ గుర్తింపు**

**-మోదీ, చంద్రబాబుకు కృతజ్ఞతలు**

**-కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**



**ఢిల్లీ, మార్చి 24(వార్త):** ఆంధ్రప్రదేశ్‌లోని అరకు లోయ నుంచి వచ్చిన స్వచ్ఛమైన, జిఐ ట్యాగ్ పొందిన అరకు కాఫీ ఇప్పుడు పార్లమెంటు ప్రాంగణంలో లభిస్తోంది. ఇది కేవలం ఒక కాఫీ స్టాల్ మాత్రమే కాదు, 1.5 లక్షల మంది గిరిజన రైతుల కఠోర శ్రమకు, సంప్రదాయానికి ప్రతీక అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. పార్లమెంటులో అరకు కాఫీ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారం ఎంతో గొప్పదని, వారిద్దరికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అరకు కాఫీ వంటి విశిష్ట ఉత్పత్తులకు గుర్తింపు లభించడానికి వారిచ్చిన తోడ్పాటు ఎన్నటికీ మరువలేమని ఆయన పేర్కొన్నారు. పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, జువల్ ఓరాం, కిరణ్ రిజిజులకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఇది గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, భారతీయ సేంద్రీయ వ్యవసాయానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడుతో పాటు, పలువురు ఎంపీలు, గిరిజన కార్పొరేషన్ ఛైర్మన్ కిడారి శ్రావణ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి, గిరిజన కార్పొరేషన్ ఎండి కల్పనాకుమారి పాల్గొన్నారు. అనంతరం వారంతా లోక్సభ స్పీకర్ ఓం బిర్లాను కూడా మర్యాదపూర్వకంగా కలిసి, కృతజ్ఞతలు తెలిపారు.

# బెట్టింగ్ నిర్వాహకులపై కఠిన చర్యలు

**-ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి**

**శ్రీకాకుళం, మార్చి 24(వార్త):** బెట్టింగ్ అనేది ఓ విష వలయం లాంటిదని,బెట్టింగ్ ముసుగులో పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు అని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి తెలిపారు. జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ పాల్పడుతున్న, నిర్వాహకులపై ప్రత్యేక నిఘా పెడుతున్నామని,చట్ట పరమైన కఠిన చర్యలు తప్పవు అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ మేరకు సోమవా రం జిల్లా ఎస్పీ ఓ పత్రిక ప్రకటన జారీ చేస్తూ క్రికెట్ మ్యాచ్ లను వినోదం కోసం మాత్రమే చూడాలే తప్పా,కుటుంబాలలో విషాదం నింపేలా ఉండకూడదు అని జిల్లా ఎస్పీ కోరారు. ఆన్లైను బెట్టింగు యాప్ లతో జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు పిలుపునిచ్చారు. ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్లు నేపథ్యంలో వీటిని అదునుగా చేసుకొని కొందరు స్వార్ధపరులు, చెడు నడత కలిగిన వ్యక్తులు క్రికెట్ బెట్టింగ్ లకు తెరలేపే అవకాశం ఉందన్నారు. బెట్టింగ్ లకు బలి అవుతున్నవారిలో ఎక్కువ శాతం యువతే ఉంటున్నా రన్నారు. సులభంగా అధిక నగదును అర్జించవచ్చు నని యువతకు ఆశ చూపుతూ బెట్టింగ్ ఊబిలో దించుతారన్నారు. ఒక్కసారి బెట్టింగ్ లకు అలవాటు పడితే వాటి నుండి బయటకు రావడం కష్టతరం అవుతుందన్నారు. బెట్టింగ్ లో ఒకసారి ఆదాయం వచ్చినా పలుమార్లు నష్ట పోవడం జరుగుతుందుని తెలిపారు. ఆ నష్టాలను భర్తీ చేసుకోవడానికి, చేసిన అప్పులను తీర్చడానికి నేర ప్రవృత్తి వైపు దారి తీసి యువత దొంగతనాలకు, ఇతర నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తుని అంధకారం చేసుకుంటున్నారన్నారు. బెట్టింగ్ అనేది పెనుభూతం లాంటిదని, ఆశ చూపి అధ:పాతాళానికి నెట్టేస్తుందని యువత దానికి బలికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి, అంతేకాకుండా క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకుని అనేక మంది సూసైడ్ చేసుకుంటున్నారని,క్రికెట్ మ్యాచ్ లను వినోదం కోసం మాత్రమే చూడాలని, బెట్టింగులు వైపు మొగ్గు చూపకూడదన్నారు.యువత, విద్యార్థులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా చదువుపై, తమ ఉజ్వల భవిషత్తు పై దృష్టి సారించాలన్నారు.తమ తల్లిదండ్రుల ఆశయాల సాధన కోసం ఉన్నతంగా జీవించాలన్నారు.తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రవర్తనను నిరంతరం గమనిస్తూ ఉండాలన్నారు. బెట్టింగులకు పాల్పడుతుంట్లయితే వారికి నచ్చచెప్పి ఆ ఊబిలో నుండి బయటకు తీసుకురావాలన్నారు. గతంలో బెట్టింగ్ లకు పాలపడిన వారిపై, అనుమానితుల పై నిఘా ఉంచామన్నారు.ఆన్ లైన్/ ఆఫ్లైను ద్వారా బెట్టింగ్ కు పాల్పడినా, గుంపులు గుంపులుగా కూర్చుని సెల్ చూస్తూ బెట్టింగ్స్ వేస్తున్న అలాంటి వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఎవరైనా బెట్టింగులను నిర్వహించినా, అమాయకులను, యువతను బెట్టింగ్ అను ఊబిలోకి లాగాలని ప్రయత్నించినా ఉపేక్షించబోమని, నిర్వాహకులను గుర్తించి వారిపై ఆంధ్రప్రదేశ్ జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాక కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అవసరం మేరకు సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందని ఎస్పీ గారు హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ లు జరుగుతున్నట్లు తెలిస్తే డయల్ 112/100 కు (లేదా) సంబంధిత పోలీస్ అధికారులకు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.




# పోషకాహారంపై అంగన్వాడీలకు శిక్షణ



**మందస, మార్చి 24(వార్త):** మందస మండలంలోని అంగన్వాడీ వర్కర్లకు పోషణ భీ, పడాయి భీ శిక్షణ కార్యక్రమం జరిగింది. మందస పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూడు రోజుల పాటు శిక్షణ జరుగుతుందని ఐసీడీఎస్ సీడీపీవో కె.వసుంధరాదేవి చెప్పారు. పోషణ భీ, పడాయి భీ శిక్షణ కార్యక్రమం 24వ తేదీ నుంచి 26వ తేదీ వరకు మందస జూనియర్ కాలేజ్ లో ముఖ్యఅతిథిగా సీడీపీవో కె.వసుంధరాదేవి అధ్యక్షతన కొనసాగుతుందని నిర్వాహకులు చెప్పారు. కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ చింతాడ శరత్ బాబు, సూపర్ వైజర్స్ బి.మంగమ్మ, సీహెచ్ రామలక్ష్మి, పి.జయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు హాజరయ్యారు.

**కొత్తూరు,మార్చి 24(వార్త):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పోషాన్ బీ ,పడాయి బీ కార్యక్రమం పై అవగాహన అవసరమని ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ యల్. శాంతి కుమారి తెలిపారు. కొత్తూరు మండలం మరియు హిర మండలం అంగన్వాడి కార్యకర్తలకు మెయిన్ వర్కర్స్ మార్చి 20 నుండి 22 వరకు మూడు రోజుల పాటు జార్8జరిగిన పోషన్ బీ, పడాయి బి శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగించుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ అయినా ఎల్ శాంతి కుమారి మాట్లాడుతూ ఫోషన్ బి, పడాయి బి అనేది బాల్య సంరక్షణ విద్యపై దృష్టి సారించే ఒక కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం అని అన్నారు. ఇది అంగన్వాడీలలో అమలు చేయబడుతుందన్నారు. ప్రతి చిన్నారికి ప్రతిరోజు కనీసం రెండు గంటలు అధిక నాణ్యత గల ప్రీ స్కూల్ బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలి సంరక్షణ విద్యపై దృష్టి సారించడం ద్వారా పిల్లల భవిష్యత్తుకు ఒక మంచి పునాది వేయడానికి సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధావాణి, గౌస్య బేగమ్, ఈశ్వరమ్మ , కురిగాం టీచర్ వర్ధరాజులు , హిరామండలం టీచర్ కోటేశ్వరరావు డిఆర్పి లు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక



## దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలు



**మందస, మార్చి 24(వార్త):** దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలు మదర్ చారిటబుల్ ట్రస్ట్ (దివ్యాంగుల సేవా కేంద్రం) వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లారెడ్డి భాస్కరరావు తెలిపారు. మందస మండలంలోని సొండిపూడిలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని దివ్యాంగులకు వివిధ రకమైన దివ్యాంగులకు వివిధ రకమైన ఉచిత ఉపకరణాలు ఈనెల 28న ఇస్తామన్నారు. చంక కర్రలు, బ్లైండ్ స్టిక్, వినికిడి యంత్రాలు, చక్రాల కుర్చీ, వాకింగ్ వాకర్స్, సింగల్ వాకింగ్ స్టిక్స్, కృత్రిమ కాళ్లు చేతులు(కృత్రిమ అవయవాలు), పోలియో వారికి కాలిపర్స్ తదితర ఉపకరణాలు ఉచితంగా ఇస్తామన్నారు. పూర్తి వివరాలకు ఈ నెల 27వ తేదీ మధ్యాహ్నం 12గంటల్లో అభ్యర్థి పూర్తి వివరాలు 9989371952 అనే ఫోన్ నెంబర్ కు వాట్సాప్ లో గాని ఫోన్ చేసి గాని వివరాలు తెలియజేయాలన్నారు.

# చేయి..చేయి కలపాలి ..క్షయ వ్యాధిని అరికట్టాలి

**-ప్రభుత్వమే ఉచితంగా మందులు పంపిణీ**

**-జిల్లా న్యాయశాఖ సేవాధికార సంస్థ, కార్యదర్శి, ఆర్. సన్యాసి నాయుడు**



**శ్రీకాకుళం, మార్చి 24(వార్త):** చేయి చేయి కలిపి క్షయ వ్యాధిని అందరూ కలసికట్టుగా పారద్రోలాలని జిల్లా న్యాయశాఖ సేవాధికార సంస్థ, కార్యదర్శి, ఆర్. సన్యాసి నాయుడు పిలుపునిచ్చారు.సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ఆవరణలో జిల్లా క్షయ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నరు. జెండా ఊపి ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ ఏడు రోడ్ల కూడలి చేరుకొని అక్కడ ర్యాలీలో పాల్గొన్నవారితో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం జిల్లా ఆయన మాట్లాడుతూ ప్రశంసా పత్రాలు పొందిన ప్రతీ ఒక్కరు మరింత భాధ్యతగా పనిచేయాలన్నారు. వ్యాధి నిర్మూలనకు నిరంతరం కృషి చేస్తున్న వారికి గుర్తించి ప్రశంసా పత్రాలు అందజేయడం చాలా మంచి పరిణామం అన్నారు. దగ్గు క్రమం తప్పకుండా రెండు వారాల వరకు ఉంటే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని, క్షయ వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే మందులు వాడకం ప్రారంభించాలని తెలిపారు. చేయి చేయి కలసి కట్టుగా క్షయ వ్యాధిని పారద్రోలాలన్నారు. జిల్లాలో క్షయ వ్యాధి పీడుతులు కోసం సమర్ధవంతమైన చికిత్స అందించుటకు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. మందులు ప్రభుత్వమే సరఫరా చేస్తుందన్నారు. వ్యాధి నియంత్రించేందుకు మందులు వాడుతూ పౌష్టిక ఆహారం తీసుకుంటే తగ్గిపోతుందని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యం అధికారి మాట్లాడుతూ ముక్తి భారత్ గౌరవ ప్రధానమంత్రి సూచనల మేరకు క్షయ నిర్ములనకు ప్రతీ ఒక్కరూ నిరంతరం కృషిచేయాలన్నారు. దగ్గు రెండు వారాలు తగ్గకుండా ఉంటే వెంటనే పరీక్షలు చేసుకోవాలని చెప్పారు. పరీక్షలు చేయడానికి అదునాతన పరికరాలు ఉన్నాయని, ప్రభుత్వ ఆసుపత్రల్లో ఉచితంగా పరీక్షలు చేసి మందులు కూడా ఉచితంగానే ఇస్తారని వివరించారు. వైద్యలు సమాజంలో సేవలు అందజేయడమే లక్ష్యంగా విధులు నిర్వహించాలన్నారు. మంచి సంస్థల నుండి వస్తున్నాయని క్షయ వ్యాది గ్రస్థులు పూర్తి స్థాయిలో మందులు వాడేలా వారికి అవగాహన కల్పించే భాద్యత మనందరిపై ఉందన్నారు. క్షయ నివారణాధికారి డాక్టర్ పడేల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు, ఈ వ్యాధి గాలి, తుంపుర్లు ద్వారా ఇతరులకు సోకుతుందన్నారు. క్షయ వ్యాధి అనుమానం ఉంటే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేసుకోవాలని, వ్యాధి నిర్ధారణ జరిగితే మందులు వాడడం ప్రారంభించాలని తెలిపారు. అలాగే పౌష్టిక ఆహారం తీసుకోని తద్వారా క్షయ వ్యాధి నివారణకు అందరమూ కృషి చేయాలని కోరారు. క్షయ వ్యాధి ఉన్న వారికి ప్రభుత్వం మందులు ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. డా. రేష్మి చక్రవర్తి మాట్లాడుతూ దగ్గు, జలుబు, తదితరమైనవి ఉంటే వెంటనే పరీక్షలు చేసుకోవాలన్నారు. తీవ్రతను బట్టి మందులు కాలపరిమితి ఉంటుందని వివరించారు. మందులు క్రమం తప్పకుండా వాడాలని, ఆరు నెలలు వాడి తిరిగి పరీక్షలు చేసుకోవాలని చెప్పారు. మందులు క్రమ తప్పకుండా వాడకపోతే క్షయ వ్యాధి మొండిగా తయారు అవుతుందన్నారు. అందువలన మందులు తప్పనిసరిగా క్రమం తప్పకుండా వాడాలని తెలిపారు. మంత్రి వెంకటస్వామి, బెజ్జిపురం యూత్ క్లబ్ అధ్యక్షులు ప్రసాద రావు మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలనకు అందరమూ కృషి చేయాలని కోరారు. క్షయ వ్యాధి నివారణలో విశేష సేవలందించిన వారికి అభినందనలు తెలిపారు. రెండు వారాలు తగ్గకుండా ఉంటే వెంటనే పరీక్షలు చేసుకోవాలని చెప్పారు. పరీక్షలు చేయడానికి అదునాతన పరికరాలు ఉన్నాయని, ప్రభుత్వ ఆసుపత్రల్లో ఉచితంగా పరీక్షలు చేసి మందులు కూడా ఉచితంగానే ఇస్తారని వివరించారు. కార్యక్రమంలో టీబీ నిర్మూలనకు కృషిచేసిన వైద్య సిబ్బందికి, నర్సింగ్ విద్యార్థినీలకు ముఖ్యఅతిథి ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే క్షయ వ్యాధితో చికిత్స పొందుతున్న పలువురికి పోషకాహారం కిట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. ప్రకాష్ రావు, డిపిఎంఓ వాన సురేష్ కుమార్, డిపిఆర్ఓ కె. బాల మాన్ సింగ్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ ఆదిలింగం, వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫస్ట్ ఎయిడ్‌పై శిక్షణ




**శ్రీకాకుళం, మార్చి 24(వార్త):** జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ ఆర్. సన్యాసి నాయుడు గారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ, పరిపాలన భవనం నందు నిర్వహిస్తున్న ఎనిమిది రోజులు సీనియర్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాటలాడుతూ ప్రజల్లో ప్రథమ చికిత్స పై అవగాహన పెరగవలసిన అవసరం ఉందని, విద్యార్థి దశనుండే పాఠశాల మరియు కళాశాల స్థాయి విద్యార్థులకు ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించాలన్నారు. తద్వారా ప్రాణాపాయ స్థితి నుండి కాపాడగలము. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీ పి జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రభుత్వ ఇతర కార్యాలయ సిబ్బంది కూడా అవగాహన కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో వైసి బి సేవా సంస్థ ప్రెసిడెంట్ ఎం. ప్రసాదరావు, ఎంసి మెంబర్, బి చిన్మయ్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది సత్యనారాయణ, పి చైతన్య కుమార్, జి రమణ, గుణాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు




**శ్రీకాకుళం, మార్చి 24(వార్త):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం , తద్వారా విద్యార్థులు స్వశక్తితో ఆర్థిక అభివృద్ధి చెందుతారని శ్రీకాకుళం నియోజకవర్గం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బలగలో డిఎల్టిసి, ఐటిఐ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. వృత్తి విద్య నైపుణ్యం , స్వయం ఉపాధికి , పారిశ్రామికవేత్తలుగా తయారవ్వడానికి దోహదపడతాయని, ఎక్కువగా ఐటిఐ చేసిన విద్యార్థులకు జాబ్ వోరెంటెడ్ కోర్సుగా మంచి అవకాశాలు వస్తాయని తెలిపారు. జాబ్ మేళా ద్వారా కొంతమందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**- 50 అర్జీల స్వీకరణ**

**-ఎస్పీ మహేశ్వర రెడ్డి**



**శ్రీకాకుళం, మార్చి 24(వార్త):** ప్రజా పిర్యాదు నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు వినతలు ద్వారా తెలిపే ప్రజా సమస్యలను పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ చట్ట పరిధిలో పూర్తి స్థాయిలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి 50 పిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఫిర్యాదు దారులు సమస్యలను ఎస్పీ ముందు బాధితలు విన్నవించుకోగా,ఎస్పీ సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో జూమ్ ఫోన్ కాల్ ద్వారా మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా నడవలేని వృద్ధులు, వికలాంగులు వద్దకు జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్ళి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా చర్యలు చేపట్టారు. ఆస్తి, కుటుంబ, చీటింగ్ ఇతరత్రా అంశాలపై 50 ఫిర్యాదులు స్వీకరించడం జరిగింది.

## ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి



**మందస, మార్చి 24(వార్త):** మందస పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయంతో పండించిన స్టాల్ ఏర్పాటు చేశారు. ప్రతి కేడర్ కూడా 25సెంట్లు నుండి 30 సెంట్లలో ఏటీఎం ఏగ్రేడ్ మోడల్ చేసి, అందులో పండించిన పంటలను మండలంలోని పంచాయితీలలో వీఓ పరిధిలో గల గ్రామంలో రైతులతో ప్రకృతి వ్యవసాయంతో చేసిన కూరగాయల స్టాల్ చేయడం, కూరగాయలు అమ్మడం జరుగుతుందని నిర్వాహకులు చెప్పారు. కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ లు ఎల్-1, ఎల్-2, ఐసీఆర్పీలు పాల్గొని, పంటలను విక్రయించారు.

## క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన

**పలాస, మార్చి 24 (వార్త):** క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి మౌనిక అన్నారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా ర్యాలీ సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఫార్మసీ ఆఫీసర్ బోనెల గోపాల్, బి. ఆదెమ్మ, యూడీసీ సుదర్శన్,స్టాఫ్ నర్స్ విమలాదేవి,హెల్త్ సూపర్వైజర్ సిహెచ్ ఈశ్వరమ్మ ల్యాబ్ టెక్నీషియన్ త్రివేణి, ఎం ఎన్ ఓ కిషోర్, వైద్య సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా కార్యదర్శిగా మిశ్రో




**ఎల్ఎన్ పేట, మార్చి 24(వార్త):** చైల్డ్ రైట్స్ ప్రోటక్షన్ ఫోరం (సి ఆర్ పి ఎఫ్) శ్రీకాకుళం జిల్లా కమిటీ కార్యదర్శి గాను లక్ష్మీ నర్సు పేట గ్రామానికి చెందిన లయన్. ఎం.కె.మిశ్రో నియమించబడ్డారు మరియు శ్రీకాకుళం నకు చెందిన లయన్ సిహెచ్. గణపతి సహాయ కార్యదర్శి గాను నియమించబడ్డారు.జాతీయ కన్వీనర్ ఆర్.వెంకట రెడ్డిబీ ఆంధ్రప్రదేశ్ ఇన్ ఛార్జి దినసరి ప్రకాష్బీ రాష్ట్ర కన్వీనర్ జి.దామోదర రావుబీ కో-కన్వీనర్ స్వర్ణ కుమారిబీ దీనబంధుబీఅరుణబీశుభబీ జిల్లా నూతన కన్వీనర్ శ్రీరామ మూర్తిబీ జనరల్ సెక్రటరీ పి.శ్రీనువాసు రావు, డబ్బీరు శ్రీను వాసు రావు రాష్ట్రానికి జిల్లా చెందిన వివిధ హెూదాల్లో ఉన్న సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లయన్.మిశ్రో మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కోసం మరియు వారి సంక్షేమం కోసం మా వంతు కృషి చేస్తామని అన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546